# బీఆర్ఎస్‌తోనే మున్సిపాలిటీ సమగ్రాభివృద్ధి

## మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న

డోర్నకల్, నవంబర్ 13: స్వరాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే ధరంసోత్ రెడ్యానాయక్‌తోనే మున్సిపాలిటీలో సమగ్రాభివృద్ధి జరిగిందని మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న అన్నారు. సోమవారం 9వ వార్డు పాత డోర్నకల్‌లో పార్టీ నాయలు మ్యానిఫెస్టో వివరిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ.. మూడోసారి కేసీఆర్ విజయ సాధిస్తారన్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని, ఇంటింటికీ సంక్షేమ పథకాలు అందినట్లు వివరించారు. కారు గుర్తుకు ఓటు వేసి రెడ్యానాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. కార్యక్రమంలో మహబూబాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కత్తెరశాల విద్యాసాగర్, మున్సిపల్ వైస్‌చైర్మన్ కేశబోయిన కోటిలింగం, వార్డు కౌన్సిలర్ బోరగల్ల శరత్‌బాబు, మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు మారబోయిన రాంభద్రం, పీఏసీఎస్ డైరెక్టర్ తవ్వ వరలక్ష్మి, నాయకులు గండి రాము, రామ్మూర్తి, భాస్కర్, వెంకన్న, వెంకటేశ్, యాకయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.



పాత డోర్నకల్‌లో మ్యానిఫెస్టో పత్రాలు అందించి ప్రచారం చేస్తున్న మున్సిపల్ చైర్మన్ వీరన్న, నాయకులు



మ్యానిఫెస్టోను వివరిస్తున్న కౌన్సిలర్ భద్రయ్య

## కేసీఆర్ సారథ్యంలో 'మరిపెడ' అభివృద్ధి

మరిపెడ, నవంబర్ 13: సీఎం కేసీఆర్ పాలనలో, డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ కృషితో మరిపెడ మున్సిపాలిటీ శరవేగంగా అభివృద్ధి చెందిందని మున్సిపల్ కౌన్సిలర్లు పానుగోత్ సూజాతా వెంకన్న, మాచర్ల స్రవంతీ భద్రయ్య అన్నారు. సోమవారం 4, 5వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రెడ్యానాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మరిపెడలో రూ.36కోట్లతో వంద పడకల దవాఖాన, రూ.3కోట్లతో ఇండోర్ స్టేడియం, రూ.3కోట్లతో వెజ్ మార్కెట్ తదితర అభివృద్ధి పనులు నూతన శోభను తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలో పేద, మధ్య తరగతి ప్రజలకు ఎంతో మేలు కలుగుతుందన్నారు. తెల్ల రేషన్‌కార్డు ఉన్న వారికి సన్న బియ్యం, మహిళలకు సౌభాగ్యలక్ష్మి పథకం కింద రూ.3వేల జీవన భృతి, ఆసరా పింఛన్లు రూ.5016కు, దివ్యాంగులకు రూ.6016, రైతుబంధు రూ.16వేలు, ప్రతి కుటుంబానికి రూ.5లక్షల కేసీఆర్ బీమా వంటి పథకాలను అమలు చేయనున్నట్లు లిపారు. స్థానికేతరుల పాలన మనకు అవసరం లేదని, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే రెడ్యానాయక్ గెలిపించి, కారు గుర్తుకు ఓటువేసి అభివృద్ధికి అండగా నిలవాలన్నారు. కేలోత్ వస్రం, వీరన్న, రెడ్డి పాల్గొన్నారు.



5వ వార్డులో ప్రచారం చేస్తున్న కౌన్సిలర్ వెంకన్న



సత్యతండాలో మ్యానిఫెస్టో కరపత్రాలు పంచుతున్న ఎంపీటీసీ మల్లికార్జున్

## పేదలకు అండగా సీఎం కేసీఆర్: ఎంపీటీసీ

నియోజకవర్గంలో ప్రతి పేద కుటుంబానికి సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే ధరంసోత్ రెడ్యానాయక్ అండగా ఉన్నారని ఉయ్యాలవాడ ఎంపీటీసీ నున్న మల్లికార్జున్ అన్నారు. సోమవారం గ్రామంలోని ఎస్సీ కాలనీ, సత్య తండాలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించి మాట్లాడారు. సీఎం కేసీఆర్ సబ్బండ వర్గాలకు సంక్షేమ పథకాలు అందించినట్లు వివరించారు. గ్రామాలు, తండాల్లో ప్రతివీధిలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మించారని, తండాలకు జీపీలుగా చేశారన్నారు. ఉయ్యాలవాడ నుంచి సత్యతండా వరకు బైకు ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు. కారు గుర్తుకు ఓటు వేసి రెడ్యానాయక్ భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ నున్న జయలక్ష్మి, పీఏసీఎస్ డైరెక్టర్ చిక్కా సత్యనారాయణ, నాయకులు చంద్రం, కోటేశ్వరరావు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## గడపగడపకూ బీఆర్ఎస్ శ్రేణుల ప్రచారం

దంతాలపల్లి, నవంబర్ 13: బీఆర్ఎస్ డోర్నకల్ నియోజకవర్గ అభ్యర్థి, ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ పార్టీ శ్రేణులు గడపగడపకూ వెళ్లి ప్రచారం నిర్వహిస్తున్నారు. సోమవారం నాయకులు ప్రభుత్వ పథకాలు, అభివృద్ధిని వివరిస్తూ ఓటు అభ్యర్థించారు. కారు గుర్తుకు ఓటు వేసి రెడ్యానాయక్‌ను గెలిపించాలని కోరారు. పెద్దముప్పారం గ్రామం జడ్పీ వైస్‌చైర్మన్ నూకల వెంకటేశ్వర్‌రెడ్డి, రామానుజపురంలో ఎంపీపీ వొలాద్రి ఉమ, దాట్లలో పీఏసీఎస్ చైర్మన్ సంపెట రాము, దంతాలపల్లిలో యూత్ అధ్యక్షుడు వీరబోయిన కిశోర్‌కుమార్, రైతుబంధు సమితి జిల్లా కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి అధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ పథకాలను చూసి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



గ్రామంలో ఎన్నికల ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## రాజకీయంగా ఎదుర్కోలేక దాడులు

నర్సింహులపేట, నవంబర్ 13: రాజకీయంగా ఎదుర్కోలేక కొందరు దాడులకు దిగుతున్నారని బీఆర్ఎస్ నాయకుడు చంద్రశేఖర్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ శనివారం రాత్రి నర్సింహులపేటలోని తన ఇంటి వద్ద గుర్తు తెలియని వ్యక్తులు బీఆర్ఎస్ జెండాలు తగులబెట్టారని, బీరు సీసాలు ఇంటి ఎదుట పగుల్లగొట్టారని చెప్పారు. ఇలాంటి దాడులకు బయపడేది లేదని, బీఆర్ఎస్ గెలుపు కోసం సైనికుల్లా పోరాటం చెస్తామన్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మె ల్యే రెడ్యానాయక్ చంద్రశేఖర్‌ను పరామర్శించారు.

## ఆత్మహత్యాయత్నం

కురవి(సీరోలు), నవంబర్ 13: వ్యక్తి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన సీరోలు పోలీస్‌స్టేషన్‌లో ఆదివారం జరిగింది. ఎస్సై రమాదేవి తెలిపిన వివరాల ప్రకారం.. కాంపల్లి శివారు సక్రాంనాయక్ తండాకు చెందిన తేజావత్ సందీప్‌కు, అదే తండాకు చెందిన ఓ మహిళతో గొడవ జరిగింది. బాధితురాలు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, విషయం తెలుసుకున్న సందీప్ కాంపల్లి వద్ద పురుగుల మందు తాగి డబ్బాతో సహా పోలీస్ స్టేషన్‌కు వెళ్లాడు. పోలీసులు డబ్బాను తీసుకొని మహబూబాబాద్ ఏరియా దవాఖానకు తరలించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## ఎంపీ కవిత వాహనం తనిఖీ


డోర్నకల్, నవంబర్ 13: ఎన్నికల కోడ్ దృష్ట్యా డోర్నకల్ ఎస్సీ, బీసీ కాలనీలో ఏర్పాటు చేసిన ఎస్ఎస్‌టీ చెక్‌పోస్టు వద్ద ఎంపీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత వాహనాన్ని సిబ్బంది సోమవారం తనిఖీ చేశారు. ఏఈ కిషన్ నాయక్, హెడ్ కానిస్టేబుళ్లు వీరన్న, బాలప్రసాద్, కానిస్టేబుల్ జవీద్ పాషా తదితరులు ఉన్నారు.



ఎంపీ కవిత వాహనాన్ని తనిఖీ చేస్తున్న చెక్ పోస్టు సిబ్బంది

# కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యం

కురవి(సీరోలు), నవంబర్ 13: బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని సీరోలు గ్రామ సర్పంచ్ శ్యామల రంగమ్మ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ప్రతి ఇంటికి వెళ్లి మ్యానిఫెస్టో కరపత్రాలను అందిస్తూ ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రంగమ్మ మాట్లాడుతూ.. ఇచ్చిన హామీ మేరకు సీరోలును మండల ఏర్పాటులో ప్రత్యేక కృషిచేసిన బీఆర్ఎస్ డోర్నకల్ అభ్యర్థి, ఎమ్మెల్యే రెడ్యానాయక్‌కు మండల ప్రజలంతా బాసటగా నిలవాలని, పార్టీలకతీతంగా కారు గుర్తుకు ఓటు వేయాలన్నారు. తొమ్మిదేళ్లుగా సబ్బండ వర్గాలకు సుపరిపాలన అందించిన బీఆర్ఎస్‌ను మరిచిపోవద్దన్నారు. ముఖ్యంగా సీఎం కేసీఆర్ మహిళల అభివృద్ధికి పెద్దపీట వేశాని, మహిళలందరూ అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. రైతులను కంటికి రెప్పలా కాపాడుకున్న సీఎం కేసీఆర్‌ను అన్నదాతలు గుండెల్లో నిలుపుకోవాలన్నారు. కార్యక్రమంలో మక్కల వీరన్న, జలగం వెంకన్న, బొలికొండ నాగేశ్వర్‌రావు, మక్కల గోపయ్య, మక్కల వెంకన్న, తగరం గురవయ్య, రామస్వామి, ఉపేందర్ పాల్గొన్నారు. నల్లెల్ల గ్రామంలో ఎన్నికల ప్రచారం ముమ్మరంగా సాగుతున్నది.



మ్యానిఫెస్టో అందిస్తూ ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



బీఆర్ఎస్‌కు జై అంటూ నినాదాలు చేస్తున్న ముస్లింలు

## బీఆర్ఎస్‌కు ముస్లింల మద్దతు

మండలంలోని నల్లెల్ల గ్రామానికి చెందిన ముస్లింలు బీఆర్ఎస్‌కు జైకొట్టారు. మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ముస్తఫా ఆధ్వర్యంలో 32 కుటుంబాలు సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు ఎర్రంరెడ్డి సుధాకర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌కు మద్దతు తెలిపారు. మైనార్టీలు ఎల్లప్పుడూ బీఆర్ఎస్‌కు అండగా ఉంటారన్నారు. గత ప్రభుత్వాలు మైనార్టీలను ఓటు బ్యాంకుగానే చూశాయని, వారిని అభివృద్ధి చేయాలని సీఎం కేసీఆర్ ప్రత్యేక గురుకులాలు ఏర్పాటు చేశారన్నారు. మైనార్టీ బంధుతో పేదలకు ఆసరా అయిందని, ముస్లింలంతా బీఆర్ఎస్ వెంటే ఉంటారన్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యుడు సయ్యద్ అఫ్జల్, షేక్ బాబుమియా, రఫీ, సుబాన్, చాంద్, జానీ పాల్గొన్నారు.